


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శనివారం 06 డిసెంబర్ 2025

# కార్పొరేట్ ను తలదన్నే విధంగా ప్రభుత్వ పాఠశాలలు మారుతున్నాయి





- జగన్ రెడ్డి చదువుకునే పుస్తకాలపై కూడా తన ఫోటోలు వేసుకున్నారు
- మెగా పీటీఎం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- సిండికేట్ నగర్ జడ్పీ స్కూల్ కు లక్షల రూపాయల విరాళం
- పిల్లలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే సునీత

అనంతపురం, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నే రీతిలో మారుతున్నాయని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో సిండికేట్ నగర్ లో ఉన్న జడ్పీ పాఠశాలలో మెగా తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనను తిలకించారు. పేపరు, కార్డు బోర్డు ఉపయోగించి తయారు చేసిన వివిధ వస్తువులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. చాగంటి కోటేశ్వరరావు సందేశం ప్రకారం విలువలతో కూడిన విద్య అను పుస్తకాన్ని పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ నిన్నటి వరకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు ప్రైవేట్ పాఠశాలలోనే చూసే వారమని.. ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటివి నిర్వహించుకుంటున్నామన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకోవాలన్నారు. ఒక్క రోజు పని పోతుందన్న ఉద్దేశ్యంతో ఇలాంటి సమావేశాలకు హాజరు కాకపోతే.. ఎంతో కోల్పోతారన్నారు. ఇక్కడికి వచ్చి ప్రతి ఒక్కరూ మీ పిల్లలు ఎలా చదువుకుంటున్నారన్నది తెలుసుకోవాలన్నారు. పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదని ప్రతి విషయంలోనూ మంత్రి నారా లోకేష్ ఆలోచిస్తున్నారన్నారు. పాఠశాల యూనిఫాం విషయంలో కూడా ఎమ్మెల్యేలు, ఎంపీల అభిప్రాయాలను తీసుకున్నారన్నారు. కుట్టు కూలీ కూడా తల్లిదండ్రులకే ఇచ్చారన్నారు. గతంలో విద్యార్థులు ఉదయం లేచి చదువుకునేందుకు పుస్తకం తెరిస్తే జగన్ రెడ్డి ఫోటో ఉండేదని.. కానీ ఇప్పుడు వాటిని తొలగించి సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటోలు, ఒక చక్కని చెట్టు ఫోటో బుక్కులపై ముద్రించారన్నారు. పాఠశాలల్లో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నారన్నారు. పిల్లలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రులకు, మీరు చదివిన పాఠశాలకు, మీ ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ముఖ్యంగా పిల్లలు చిన్న చిన్న విషయాలకు తల్లిదండ్రులపైన మనస్తాపానికి గురై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని అది మంచిది కాదన్నారు. ఏదైనా బాధ ఉన్నప్పుడు మీ ఉపాధ్యాయులతోనో లేదా మీ స్నేహితులతో పంచుకోవాలన్నారు. ఈ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తోందని.. ఆడపిల్లలు బాగా చదువుకోవాలని.. ప్రస్తుత పథకాలన్నీ స్త్రీల పేరుతోనే ప్రభుత్వం మంజూరు చేస్తోందని తెలిపారు. పాఠశాల చైర్మన్ కాంపౌండ్ వాల్, అదనపు గదులు, మరుగుదొడ్లు కావాలని కోరగా.. ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే సునీత చెప్పారు. పాఠశాల అభివృద్ధికి పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఒక లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. స్థానిక టీడీపీ నాయకులు కూడా 3లక్షల వరకు అందజేశారు. ఈ కార్యక్రమం అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు పంపిణీ చేశారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు భోజనం ఎలా పెడుతున్నారు.. మెను అమలవుతోందా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులతో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ సరదాగా గడిపారు.

## విద్యార్థుల ఎదుగుదలకు తల్లిదండ్రులే తొలి గురువులు



పుట్టపర్తి, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజవర్గం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బీడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సమావేశానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో 65 లక్షల మంది విద్యార్థుల తల్లి ఖాతాలో తల్లికి వందనం పథకం ద్వారా 87 వేల కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. జీవితంలో పిల్లలు సక్రమమైన మార్గంలో పయనించడానికి వారి తల్లిదండ్రులే తొలి గురువులనీ పేర్కొన్నారు. విద్యార్థులు మంచి మార్గంలో నడవడానికి చదువు ఒక్కటే మార్గం అన్నారు. నేటి కాలంలో విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం వల్ల వారి జీవిత మనుగడకు తీవ్ర దుష్ఫలితాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకొనే సమయంలో సెల్ ఫోన్లను తల్లిదండ్రులు దూరంగా ఉంచాలని కోరారు. విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందించేలా ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీట వేసిందని అన్నారు. విద్యాభివృద్ధికి ,విద్యార్థుల సంక్షేమానికి పాటు పడుతున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ను జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. చదువే భవిష్యత్ లో పిల్లలకు మంచి ఆస్తి అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులు చదువులో రాణించి సమాజాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలో అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ , వైస్ చైర్మన్ రాధ ,ప్రధానోపాధ్యాయులు గోపాల్ నాయక్ ,ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాలయాలను సమాజ దేవాలయాలు గా తీర్చేదిద్దేందుకు ప్రభుత్వంతో పాటు, తల్లిదండ్రులు కలిసి కృషి చేయాలి .... ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం నిర్వహించిన “మెగా పేరెంట్ – టీచర్” మీటింగ్ లో భాగంగా బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నిర్వహించిన “మెగా పేరెంట్ – టీచర్” మీటింగ్ కి ముఖ్యఅతిథిగా నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం సి ఎస్ ఆర్సేవ్ ఇండియా...లీవ్ హ్యూమన్ ఫౌండేషన్ ట్రస్ట్ వారి సహకారంతో పాఠశాలలో కొత్తగా నిర్మించిన ఓపెన్ ఆడిటోరియంను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన మహిళా సెల్ఫ్ డిఫెన్స్, జిమ్నాస్టి క్స్, ఎన్సీ సి సి విద్యార్థుల ప్రదర్శనలను తిలకించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ పాఠశాలలో ప్రతినెల జరిగే “మెగా పేరెంట్ – టీచర్” మీటింగ్ లో తల్లిదండ్రులు హాజరు కావాలని తెలిపారు.ఈ సమావేశంలో విద్యార్థులు విద్యాభ్యాసం గురించి నేరుగా ఉపాధ్యాయులతో చర్చించే అవకాశం ఉంటుంది పాఠశాల అభివృద్ధికి తగు సూచనలు కూడా తల్లిదండ్రులు పేర్కొనవచ్చును.అలాగే ఉపాధ్యాయులతో పాటు ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు సందెల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరమా ఎంతైనా ఉంది ఉందన్నారు.

అనంతరం గత నెలలో జరిగిన మాక్ అసెంబ్లీలో నియోజవర్గ ఎమ్మెల్యేగా పాల్గొన్న విద్యార్థిని శిరీష ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అభినందించారు. శిరీష ను స్ఫూర్తిగా తీసుకొని, భవిష్యత్తులో జరిగే మాక్ అసెంబ్లీలో నియోజకవర్గం తరపున పెద్ద సంఖ్యలో ఎంపిక అయ్యేందుకు కృషి చేయాలని సూచించారు.

2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు మెచ్చిన “ఇది మంచి ప్రభుత్వం” పాలన అందిస్తూ, విద్యార్థులకు కూడా డొక్కా సీతమ్మ పేరుతో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందించడం జరిగినది.

ముఖ్యంగా గత వైసిపి ప్రభుత్వం విద్యాలయంలో రాజకీయ గుర్తులు, రంగులు చేసిందన్నారు. విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ పేరున అందిస్తున్న విద్యా కిట్లలో రాజకీయాలకు అతీతంగా ఎలాంటి బొమ్మలు గాని,రంగులు లేకుండా విద్యాలయాలను సమాజ



దేవాలయాలుగా తీర్చిద్దేందుకు కృషి చేయడం జరుగుతున్నది. అలాగే ప్రతిబిడ్డ ఆర్థిక కారణాలతో విద్యకు దూరంగాకుండా ఉండేందుకు ఎంతమంది పిల్లలు విద్యను అభ్యసించిన, ప్రతి విద్యార్థి తల్లికి ఖాతాకు తల్లికి వందనం కింద ఆర్థిక సాయం అందించడం జరిగినది.

అనంతరం విద్యార్థుల చే స్వచ్ఛత గురించి, బాల్య వివాహ నిరంతరణ గురించి ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు స్వీయ రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, అలాగే జిమ్నాస్టిక్ విన్యాసాలను ప్రదర్శించిన ఎన్.సి.సి., తదితర విద్యార్థులకు ఎమ్మెల్యే శ్రావణి శ్రీ అభినందించారు. కార్యక్రమం అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం లో అందిస్తున్న భోజనం నాణ్యత పట్ల విద్యార్థుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఇప్పుడు అందిస్తున్న భోజనం నాణ్యత,రుచి మెరుగ్గా ఉందని విద్యార్థులు తెలియజేసినందున వారికి నాణ్యత,రుచితో కూడిన భోజనాన్ని అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు ఎంపీపీ సునీత విద్యాశాఖ అధికారులు, ప్రిన్సిపాల్ సునీత ఎమ్మార్వో.శ్రీధర్ మూర్తి ఎంపిడిఓ సల్మాన్ గురుకుల పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,కూటమి పార్టీలా నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పేద విద్యార్థులకు అండగా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్!

ధర్మవరం, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

పేద విద్యార్థులపట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రేమాభిమానాన్ని కనబరిచారు. తాను ప్రాతినిథ్యం వహించే శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 2,087 మంది. పదో తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ఫీజును తానే స్వయంగా చెల్లించారు. ఒక్కొక్క విద్యార్థి రూ.125 చొప్పున ఫీజును విద్యా శాఖకు చెల్లించాలి. దీని ప్రకారం రూ.2,60,875 మొత్తాన్ని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా విద్యా శాఖ అధికారి ద్వారా చెల్లించారు. వీటి వివరాలను జిల్లా విద్యా శాఖ అధికారి సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియచేస్తూ ఉత్తర్వులిచ్చారు.

బత్తలపల్లి, ధర్మవరం, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల్లోని 41 ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి



2,087 మంది పదో తరగతి చదువుతున్నారు త్వరలో పబ్లిక్ పరీక్షలు రాయ బోతున్న విద్యార్థుల ఫీజును వారికి ప్రోత్సాహకరంగా, ప్రేరణగా ఉండేందుకు మంత్రి చిరు ప్రయత్నంచేశారని సన్నిహితులు తెలిపారు. లబ్ధిపొందిన వారిలో 1,096 మంది బాలికలు ఉన్నారు. మంత్రి చొరవను నియోజకవర్గ వాసులు స్వాగతిస్తున్నారు

## తపోవనం హై స్కూల్ మెగా పేరెంట్స్ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా హాజరైన రాయల్ మురళి

అనంతపురం, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

నేను ఈ పాఠశాల విద్యార్థినే... గురువుల నేర్పిన విద్యాబుద్ధులే... సమాజంలో ప్రజలతో ఏ విధంగా ఉండాలి... వారి మన్ననలు ఏ విధంగా పొందాలి అనే విషయాలను ఇక్కడే మా గురువుల వద్ద నేర్చుకున్నాను... ఈరోజు మెగా పేరెంట్స్ మీటింగ్కు ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయులు ఆహ్వానించడం, హాజరు కావడం ఎంతో గర్వంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి పేర్కొన్నారు..అనంతపురం రూరల్ పరిధిలోని తపోవనంలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ మీటింగ్ లో రాయల్ మురళి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతోపాటు ఆటపాటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు... ఉల్లాసమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై కూడా ఎంతైనా ఉందన్నారు... అలాగే ఏ విద్యార్థి పట్ల ఉపాధ్యాయులకు కోపం ఉన్నదని, కాస్త అల్లరి చేస్తే వారిపై ఉపాధ్యాయులు చిన్న చిన్న శిక్షలు విధిస్తే



దానిని భూతద్దంలో చూడడం మంచిది కాదని తల్లితండ్రులకు రాయల్ మురళి హితవు పలికారు... ఈ పాఠశాలకు గత ఏడాది దాదాపు 50 వేల రూపాయలు విలువచేసే ప్లేట్లు, గ్లాస్ లు అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా గురువులు గుర్తు చేశారు... ఈ ఏడాది నాలుగు సీసీ కెమెరాలను రాయల్ మురళి తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థులపై ఆయనకున్న అభిమానం అర్థమవుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరయ్యారు...



AP 4PG 6 12 2025 SATURDAY qxp_Layout 1 06-12-2025 06:16 AM Page 2



## యాడికి జడ్పీ హైస్కూల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం




యాడికి, డిసెంబర్ 5 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడం జరిగిందని, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో పాఠశాల, తల్లిదండ్రులు, సమాజం ఒకే దారిలో నడవాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఇంటిదగ్గర కూడా చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ మరియు మాజీ మండల కన్వీనర్ రుద్రమ నాయుడు పాల్గొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పరస్పర సహకారంతోనే విద్యార్థుల ఫలితాలు మెరుగుపడతాయని తెలిపారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల చదువు పురోగతి, బోధన నాణ్యత వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యాసిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాఠశాలలో 110 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ



యాడికి, డిసెంబర్ 5 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని నంబర్ వన్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మధ్యాహ్న భోజన సదుపాయాల అభివృద్ధి కోసం యాడికి ఎస్‌బిఐ బ్యాంకు అధికారి రామలింగేశ్వర మొత్తం 110 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం బ్యాంకు అధికారి రామలింగేశ్వర తీసుకున్న ఈ సేవా కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత బలోపేతం చేయడానికి ఇలాంటి సహకారం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ సిబ్బంది మంజునాథ్, షేక్షావలి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం, ఎగ్మోర్ రైళ్లను రాయలచెరువులో ఆపాలని వినతి



యాడికి, డిసెంబర్ 5 (అనంత ప్రభ)
యాడికి మండల ప్రజల కోసం రాయలచెరువు లయన్స్ క్లబ్ సభ్యులు రాయలచెరువు రైల్వే స్టేషన్ మాస్టర్‌ను కలిసి ధర్మవరం, ఎగ్మోర్ రైళ్లు రాయలచెరువులో ఆగేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు.
అదే విధంగా మెయిన్ రోడ్ నుంచి స్టేషన్‌కి చేరుకునే రహదారిని ప్రజల కోసం సౌకర్యవంతంగా రూపొందించాలి, స్టేషన్ పరిధిలో వాహనాల పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి చేశారు. చుట్టుపక్కల 30 గ్రామాల ప్రజలకు రాయలచెరువు రైల్వే స్టేషన్ అత్యంత ఉపయోగకరంగా ఉందని, పట్టణాలలో చదువుతున్న విద్యార్థులు, సాధారణ ప్రజలు విజయవాడ, హైదరాబాద్ వెళ్లాలంటే ప్రస్తుతం తాడిపత్రి లేదా గుత్తికి వెళ్ళాల్సి వస్తోందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## కేజీబీవీలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



యాడికి, డిసెంబర్ 5 (అనంత ప్రభ)
యాడికి మండలం వేములపాడు గ్రామ సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో శుక్రవారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశమును పాఠశాల ప్రత్యేక అధికారి నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి కాశప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాధికారి కాశప్ప మరియు ప్రత్యేక అధికారి నిర్మల మాట్లాడుతూ విద్యార్థుల బోధన, హాజరు, విద్యా ప్రమాణాల అభివృద్ధి వంటి అంశాలపై తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చించి, పాఠశాల పురోగతికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. అనంతరం అధికారులు, ఉపాధ్యాయులు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తల్లిదండ్రులుతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## తాడిపత్రి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ కి ముఖ్యఅతిథిగా హాజరైన కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున



తాడిపత్రి, డిసెంబర్ 5 (అనంత ప్రభ)
ఈరోజు తాడిపత్రి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ కి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు తల్లితండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల దశలో ఇటువంటి చెడు వ్యసనాలను దరిచేరకుండా జాగ్రత్త వహించాలని అలాగే మత్తు పదార్థాలను దూరంగా ఉండాలి మరి ముఖ్యంగా గంజాయి ఇలాంటి మత్తు పదార్థాలకు చాలా దూరంగా ఉండాలని విద్యార్థి ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. అలాగే కళాశాల విద్యార్థుల్లో తల్లిదండ్రులు కూడా మీ పిల్లల యొక్క చదువు క్రమశిక్షణ గురించి కళాశాలకు వచ్చి విచారించాల్సిందిగా కోవడం జరిగింది. ఎవరైనా గాని గాంజా సేవించి పట్టుబడితే పిల్లల తల్లితండ్రుల ఆస్తులు జప్తు చేసే హక్కు ప్రభుత్వానికి ఉందని పిల్లల తల్లితండ్రులకు తెలియజేయడం జరిగింది. అలాగే కళాశాలకు వచ్చే మహిళా విద్యార్థులకు ఎవరైనా ఆకతాయిలో వేధిస్తే వెంటనే నాకు తెలియజేయాలని చెప్పడం జరిగింది. అలాగే విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నా తెలియజేయాల్సిందిగా కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు కొన్ని డ్రైనేజీ మరియు పారిశుద్ధకు సంబంధించిన సమస్య గురించి కౌన్సిలర్ గారికి తెలియజేశారు వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది

## గుమ్మేపల్లి ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్



అనంత, డిసెంబర్ 5 (అనంత ప్రభ)
గుమ్మేపల్లి ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లిమెగా పేరెంట్స్ మీటింగు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని సింగనమల నియోజకవర్గ గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణశ్రీ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా మెగా పేరెంట్స్ మీటింగు ప్రభుత్వము ఏర్పాటు చేసిందని పాఠశాలమరియు కళాశాలలో ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఈ పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం వల్ల పిల్లలు ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులు తెలుసుకోవచ్చని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రవి స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ గౌతమి అంగన్వాడి టీచర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఈనెల 21వ తేదీన పోలియో చుక్కలు



యాడికి, డిసెంబర్ 5 (అనంత ప్రభ)
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి. దేవి ఆదేశాల మేరకు, యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో పల్స్ పోలియోపై అవగాహన సమావేశాన్ని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో వీరరాజు, ఈఓఆర్డీ శశికళ, అంగన్వాడీ సూపర్వైజర్ విజయకుమారి మరియు తాడపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు హాజరై పల్స్ పోలియో గురించి మాట్లాడారు. అనంతరం వైద్య సిబ్బంది మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం ఈ నెల 21న జరగనున్న నేపథ్యంలో, ఏఎన్ఎంలు, ఎమ్ఎల్‌హెచ్‌పీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలకు బాధ్యతలు వివరించారు. యాడికి మండలంలో మొత్తం 50 గ్రామాల్లో 50 పోలింగ్ బూతులతో పాటు, రెండు ట్రాన్సిట్ పాయింట్లు, రాయలచెరువు రైల్వేస్టేషన్, యాడికి బస్టాండ్ అలాగే ఒక మొబైల్ టీంను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తం 3009 మంది 0 నుండి 5 ఏళ్ల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా నిర్ధారించారు. 21న పోల్స్ వద్ద చుక్కలు వేయగా 22, 23 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి మిగిలిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్టు వెల్లడించారు. మండలంలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలంటూ యాడికి వైద్యాధికారి డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి మరియు తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు

## పుట్టిన ప్రతి బిడ్డ ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఉండాలి డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి




అనంతపురం, డిసెంబర్ 5 (అనంత ప్రభ)
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సమావేశ భవనంలో చిన్నపిల్లల వైద్యుల సంఘాము ఆధ్వర్యంలో చిన్నపిల్లల్లో పుట్టుకతో వచ్చేటువంటి వ్యాధులు నివారణతో పాటు ఆ వ్యాధులు రాక మునుపే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అలాగే తల్లిపాలు సంరక్షణ పోషకాహారము ఆవశ్యకత వంటి ముఖ్యమైన చిన్నపిల్లల ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్యలు గురించి వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్నటువంటి సూపర్వైజర్వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్నటువంటి సూపర్వైజరి సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా డి యం ఎచ్ ఓ డా ఈ బి దేవి మాట్లాడుతూ చిన్న పిల్లల ఆరోగ్య విషయం లో వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఏ శిశువు వైద్యపరమైన లోపాలతో పుట్టకూడదని ఎందుకు సంబంధించి ప్రభుత్వం అందించేటువంటి ఏం సి పి కార్డును సంపూర్ణంగా ఉపయోగించుకోవాలని అందులో పొందుపరిచినటువంటి విషయాలు అన్నింటిని గర్భిణీ స్త్రీలకు వారి కుటుంబ సభ్యులకు వివరించాలని తెలియజేశారు అలాగే అందులో ఉన్న అంశాలను తప్పక పాటించేలా చూడాలని కోరారు.
ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఉదయ్ భాస్కర్,డాక్టర్ శంకర్ నారాయణ డాక్టర్ భాస్కర్ నాయక్, అలాగే డి ఐ ఓ, డాక్టర్ శశిభూషణ్ రెడ్డి డాక్టర్ విష్ణు మూర్తి, డాక్టర్ రాధిక, సిబ్బంది పల్లవి, రాధా, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## స్క్రబ్ టైపస్ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,



అనంతపురం, డిసెంబర్ 5 (అనంతప్రభ)
రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో స్క్రబ్ టైపస్ కేసులు నమోదవుతున్న కారణంగా జిల్లా లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే కొన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఒక ప్రకటనలో సూచించారు,
స్క్రబ్ టైపస్ వ్యాధి ముక్యంగా రికెట్ సియా అను బ్యాక్టీరియా ( సూక్ష్మ క్రిమి) వలన వచ్చునని ఈ బ్యాక్టీరియా మైట్స్ ( పిడుదులు , చిడుములు ) యందు ఉండునని ,
ఈ వ్యాధి లక్షణాలు, లో ముక్యంగా తీవ్ర తలనొప్పి, జ్వరము, తీవ్ర వంటి నొప్పులు ఉంటాయని, శరీరము మీద దద్దుర్లు, కళ్ళకలక వంటి లక్షణములు ఉంటాయని చర్మము పై మైట్ లార్వా కుట్టినచోట నొక్కబడినట్లు ఎర్రటిపుండు ఏర్పడి నల్లని పెచ్చులతో కూడి ఉంటుందని,
ఈ వ్యాధి మనిషి నుండి మనిషికి వ్యాపించదని,తెలిపారు
అలాగే మనము తీసుకోవలసిన జాగ్రత్తలు లో ముక్యంగా మనం నివసించు ప్రాంతాలలో
ఎలుకలు, చుంచు చిట్టి ఎలుకలు, పందికొక్కులను నిర్మూలించాలని,
ఎలుకల లపై నివసించు మైట్స్ కు సంబంధించిన లార్వాలు, నేల గడ్డి ఎందు ఉండునని
ఎలుకలు సంచరించు ప్రాంతముల యందు నేలపై,గడ్డిపై నిద్రించుట కూర్చోనుట చేయరాదని, ఇళ్ల చుట్టూ ప్రక్కల నున్న, గడ్డి గుబుర్లను తొలగించి కన్నములు పూడ్చవలెనని, ఈ స్క్రబ్ టైఫైస్ వ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే సులభంగా నయమవుతుందని, తెలిపారు,
ఈ లక్షణాలు కనపడిన వెంటనే సమీప పి హెచ్ సి, సి హెచ్ సి, సెంటర్లను సంప్రదించాలని పిలుపునిచ్చారు,
ఎలిసా రాపిడ్ టెస్టులు అందుబాటులో ఉంచడం డాక్సీ సైక్లిన్,అజిత్రోమైసిన్ నిల్వలు సమీక్షించి అందుబాటులో ఉంచడం పాజిటివ్ కేసులు నమోదైన ప్రాంతాల్లో తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు,
అలాగే పాఠశాలలు హాస్టల్లో గ్రామసభల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సచివాలయాల్లో కలిసి, ఇండ్ల చుట్టూ పొదలు తొలగించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు,
ఇళ్ల చుట్టూ ఉన్న పొదలు గడ్డి చెత్త ముక్కలను తొలగించాలని పోదులు గడ్డి ప్రాంతాల్లో పనిచేసేటప్పుడు ఫుల్ స్లీవ్ బట్టలు ధరించాలని నేలపై నేరుగా కూర్చోకూడదు పడుకోకూడదు పిల్లలు వృద్దులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పై జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,ప్రస్తుతం అనంతపురం జిల్లాలో ఎటువంటి స్క్రబ్ టైపస్ కేసులు నమోదు కాలేదని ఒక ప్రకటనలో తెలిపారు.

## 13 న జాతీయ లోక్ అదాలత్



అనంత, డిసెంబర్ 5 (అనంత ప్రభ)
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశాల మేరకు, అనంతపురము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు అధ్యక్షతన శుక్రవారం రోజు 05-12-2025 వ తేదిన జిల్లా కోర్ట్ హాల్ ,అనంతపురము నందు డిసెంబర్ 13 వ తేది జరుగు జాతీయ లోక్ అదాలత్ గురుంచి ఫైనాన్సు మరియు చిట్ ఫండ్ కంపేని అధికారులతో సమిక్ష సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమాములో డిసెంబర్ 13 వ తేది జరుగు జాతీయ లోక్ అదాలత్ లో అనంతపురము జిల్లా మరియు శ్రీ సత్య సాయి జిల్లా, పుట్టపర్తి లోని అన్ని కోర్టులలో పెండింగులోనున్న మోటార్ వాహనముల ప్రమాదభరిత కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్సు కేసులు డిసెంబర్ 13 వ తేది జరుగు జాతీయ లోక్ అదాలత్ నందు పరిశ్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ కార్యదర్శి ఎన్.రాజశేఖర్ , న్యాయవాదులు, పాల్గోన్నారు.

## "మెగా పేరెంట్ - టీచర్" మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యం ఆదినారాయణ



శింగనమల, డిసెంబర్ 5 (అనంత ప్రభ)
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం సందర్భంగా నాకు ప్రభుత్వం వారు కేటాయించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల %ఞ% కె.జి.బి.వి స్కూల్ ను సందర్శించడం జరిగినది తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎపి.నాయిబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ మాట్లాడుతూ.
విద్యార్థికి మంచి ఆదరణ లభిస్తుందని మరియు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం గురించి విద్యాశాఖ మరియు ఐటీ శాఖ శాఖామంత్రి లోకేష్ చేస్తున్నటువంటి విద్యా శాఖకు గతంలోఎవరు చేయనటువంటి కార్యక్రమాలకు మంచి ఆదరణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన చేస్తున్న కృషిని విద్యార్థులకు వివరించడం జరిగింది ..

## ఎల్లుట్ల రైతు నాగలింగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



శింగనమల, డిసెంబర్ 5 (అనంత ప్రభ)
పుట్లూరు మండలం ఎలుట్ల.గ్రామ రైతు నాగలింగయ్య మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు మాట్లాడుతూ... ఆ కుటుంబానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కూటం ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శింగనమల రంగరాయలచెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ జి సత్యనారాయణ అనిల్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## మెగాపేరంటే కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్



ఆత్మకూరు, డిసెంబర్ 5 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరులో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా ఉన్నత పాఠశాలలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆజాద్ విగ్రహం ఏర్పాటుకు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయలను కలెక్టర్ ద్వారా పాఠశాల హెచ్ఎం కు అందజేశారు వీటితోపాటు పరిటాలరవీంద్ర మేము చేస్తారు తరఫున పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లను కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## కోనుప్పలపాడు గ్రామంలో మన డబ్బులు, మన లెక్కలుపై అవగాహన




యాడికి, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామంలో శ్రీలక్ష్మి విఓ, కళ్యాణి విఓ లలో మన డబ్బులు, మన లెక్కలు గురించి అవగాహన కార్యక్రమం, ర్యాలీ మరియు జెండర్ కాంపెయిన్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ మార్కే రామలక్ష్మమ్మ, సీసీ పద్మావతి, వివోఏ రామాంజినేయులు, లక్ష్మి మహిళా సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో శంకరం రామకృష్ణ కొడుకు రామమూర్తి ,కోడలు రాజ్యసులోచన, వారి కుమారుడు రవితేజ, కుమార్తె హైందవి,బాబాయ్ బాల రామ్మూర్తి వీరి కుటుంబము అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం చేశారు. కుమారుడు రవితేజ (కానిస్టేబుల్) మా ఊర్లో కూడా ఆశ్రమం ఉందని తెలిసి అలాగే ఉద్యోగం రావడం ద్వారా అన్నదానం చేయాలని ఆశతో వృద్ధులందరికీ కుటుంబమంతా కలిసి భోజనాలు వడ్డించారు. ఇందునిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ వడ్డే రమాదేవి



కూడేరు, డిసెంబర్ 5 (అనంతప్రభ)

కూడేరు మండలం చోళసముద్రం గ్రామం లో శుక్రవారం రోజున ప్రాథమిక పాఠశాల నందు మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి సర్పంచ్ వడ్డె రమాదేవి, మరియు పాఠశాల చైర్మన్ ముఖ్య అతిథులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక తెదేపా నాయకులు హాజరయ్యారు.

## తల్లిదండ్రుల సమావేశం విజయవంతం..



ఉరవకొండ, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలంలోని లత్తవరం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్,టీచర్స్,మీటింగ్ 3.0లో భాగంగా పెద్ద ఎత్తున పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. పిల్లల విద్య పురోగతిపై ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చి తల్లిదండ్రులతో చర్చించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ మాజీ సర్పంచ్, బోధపాటి గోవిందప్ప గ్రామ వైస్ ప్రెసిడెంట్ వంకలపాటి లక్ష్మి, మాజీ ఎంపిటిసి,చంద్రశేఖర్, ఎస్ఎంసి, చైర్మన్ బన్నెల నాగరాజు, వైస్ చైర్మన్ సాకే శిల్ప మరియు స్కూల్ హెడ్మాస్టర్ ప్రవీణ్ కుమార్.టీచర్స్ గాయత్రి, రామాంజినేయులు, రఘుమాల, మరియు గ్రామ సచివాలయ సిబ్బంది చంద్రకళ, సోమేశ్వర్, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం



ఉరవకొండ, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోనిఅయ్యప్ప స్వామి దేవాలయం నందు జరుగుతున్న అన్నదానం కార్యక్రమానికి బండి సురేష్, వెట్టి నాగముని సహకారం అందించారు.ఈ అన్నదాన కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్విఘ్నంగా జరిగేందుకు సహకరిస్తున్న కాయగూరల నున్నా బాలాజీ, ఉల్లి గడ్డల వాలీ సాహెబ్ ,ఆకు కూరలు మీనుగ లాలు స్వామి, మల్లికార్జున , భాస్కర్ మారుతి, కార్తిక్,మధర్ డైరీ పెరుగు శాశ్వత దాతలు, అన్నదాన సేవా సమితి సభ్యులు తొండ్లమ్ రాము స్వామి,నాగముని స్వామి మరియుమీనుగ ప్రియతమ్ స్వామి ఇలా ప్రతి ఒక్కరికీ శ్రీ అయ్యప్ప స్వామి కృప కటాక్షాలు వుండాలని కోరుకుంటూ. అయ్యప్ప స్వామి అన్నదాన సేవా సమితి ఉరవకొండ. పంచాయతీ రాజ్ డి ఈ ఈ మీనుగ వెంకటేశులు తెలిపారు.

## ప్రజా దర్బార్ లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే

- ప్రజలు ఇచ్చే ప్రతి అర్జీకి అధికారాల నుండి సమాధానం ఉండాలి
- ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్



అనంత, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

అనంతపురం రూరల్ రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ లో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రజా దర్బార్ కార్యక్రమం పాల్గొన్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి జరుగుతోందన్నన్నారు.

ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై అధికారులు కచ్చితమైన సమాధానం ఇవ్వాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రాచానపల్లి పంచాయతీలోని సిండికేట్ నగర్ లో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల నుంచి వివిధ రకాల అంశాలపై ఎమ్మెల్యే అర్జీలు స్వీకరించారు. ప్రతి ఒక్కరితో ఓపికగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఇందులో ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీలు, ఇల్లు, ఇళ్ల పట్టాలు, పింఛన్లు రెవెన్యూ అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇక్కడ వచ్చే ప్రతి అర్జీకి పరిష్కారం చూపించడం జరుగుతుందన్నారు. కొన్ని సమస్యలు పరిష్కరించలేక పోతే ఎందుకన్నది కూడా అధికారులు వివరణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఇందులో ఎక్కడా నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదని ఆమె సూచించారు. మరోవైపు అనంతపురం రూరల్ మండలంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. రూరల్ మండలం వేగంగా విస్తరిస్తున్న క్రమంలో ఈ ప్రాంతానికి తాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా చొరవ చూపుతున్నట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. సిండికేట్ నగర్ లో స్థల సేకరణ చేసి పార్కు కూడా ఏర్పాటు చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు

## పరిటాల కుటుంబం పై విమర్శలు చేయడమేంటి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు



ఆత్మకూరు, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు శుక్రవారం రోజున ప్రెస్ మీట్ వారు మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు పరిటాల సునీతమ్మ మంత్రి గా ఉండి ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్స్ తార్ రోడ్స్ వేపించి.....సొంత ఖర్చులతో హై లైట్స్ వేపించిన ఘనత పరిటాల సునీతమ్మ కే దక్కుతుందని వైసీపీ ఇది మాజీ ఎమ్మెల్యే గుర్తుపెట్టుకోవాలని మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసరావు అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామం లో ప్రజలకు త్రాగునీరు కోసం పరిటాల ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వాస్తవం కాదా, రాప్తాడు నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రతి చెరువుకు సాగు నీరు అందించి రైతుల గుండెల్లో వెలుగు నింపిన ఘనత పరిటాల సునీతమ్మ కే దక్కుతుందని పరిటాల కుటుంబం పుణ్యామ అని మీ సొంత గ్రామానికి 3 సార్లు సాగునీరు అందిస్తే మీరు అనేకసార్లు పంటలు పండించుకొని మీ కడుపులు నింపుకున్నది వాస్తవం కాదా హత్యా రాజకీయాలు చేయడం నీకంటే దిట్ట ఎవరు లేరు అనేది నీవే చెప్పుకుంటున్నావు

హత్యా రాజకీయాలకు దోపిడీ దొంగల ముఠా పాలనకు రౌడీ పాలనకు కేరాఫ్ అడ్రెస్స్ మీ వైసీపీ కాదా ,పరిటాల అంటే అభివృద్ధి... అభివృద్ధి అంటే పరిటాల అనేది మీరు గుర్తించుకోవాలని మీ మోసాలుకు తట్టుకోలేక రాప్తాడు నియోజకవర్గం వైసీపీ కార్యకర్తలు నిన్ను రాప్తాడు నుంచి వేలేసినది వాస్తవం కాదా 2019 లో నీవు ఎమ్మెల్యే కావాలని నీ సొంత కార్యకర్తలు చెందాలు వేసుకొని నిన్ను గెలిపిస్తే నీవు రాప్తాడు నియోజకవర్గం లో ఏమి ఉద్ధరించావో సమాధానం చెప్పాలని మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసరావు అన్నారు.

అమ్మ డైరీ పేరుతో డ్వాక్రా మహిళలతో దాదాపు 10 కోట్ల రూపాయలు వసూలు చేసి 3 సంవత్సరాలు వసూలు చేసిన డబ్బులు తో అక్రమంగా వ్యాపారాలు చేసి కోట్ల రూపాయలు సంపాదించినది వాస్తవం కాదా నీవు పరిటాల కుటుంబం పై విమర్శలు చేయడమేంటని మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు ఎగదేవా చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురామ్, జిల్లా అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహాచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ కాలనీ మెగా పేరెంట్స్ డే- కామ్మూరు నాగరాజు




అనంతపురం, డిసెంబర్ 5 (అనంతప్రభ)

అనంతపురం రూరల్ రాజీవ్ కాలనీ పంచాయతీ నందు ఈ రోజు అనంతపురం నగరం లో విద్యాశాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు, అర్బన్ మ్మెల్యే శ్రీ ప్రసాద్ గారి సూచనల మేరకు అర్బన్ పరిధిలోని రాజీవ్ కాలనీ పంచాయితీ లో గల మండల పరిషద్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ (పీటీమ్) కు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు టీడీపీ నాయకుల తో కలిసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి అనంతరం బాల్యవివాహాలను నివారించడానికై అధికారులు చేపించిన ప్రతిజ్ఞ లో పాల్గొన్న టీడీపీ నాయకులు కమ్మూరు నాగరాజు.

## గడేకల్లులో పేరెంట్స్-టీచర్స్ ఆత్మీయ సమావేశం




ఉరవకొండ, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

విడపనకల్ మండలం గడేకల్ గ్రామంలో ఉన్న జడ్పీ హైస్కూల్లో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలు విద్యార్థుల పురోగతికి దోహదం చేస్తాయని,అదేవిధంగా గవర్నమెంట్ అందించే ఆర్థిక ప్రోత్సాహం కానీ లేదా ఇతర సదుపాయాలు గాని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపచేయాలని,తద్వారా ప్రభుత్వ పాఠశాలలో నమోదు సంఖ్య గణనీయంగా పెరుగుతుందని తెలిపారు.అంతకుముందు విద్యార్థులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాంఘిక,విజ్ఞాన ప్రదర్శనశాలను విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో కలిసి ఎంపీపీ సందర్శించి,మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ మనోహర్,పేరెంట్స్ కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## జనతా పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా దగ్గుపాటి సౌభాగ్య ఎంపిక.



ఉరవకొండ, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గా జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ,స్టేట్ కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన దగ్గుపాటి సౌభాగ్య గనాకు అప్పగించిన ఈ పదవీ బాధ్యతను సక్రమంగా నిర్వహించి మహిళా సాధికారత కోసం కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ ఆదేశాలను ఆశయాలను గ్రామ స్థాయి వరకూ తీసుకెళ్ళి మహిళాభ్యుదయ దిశగా పని చేస్తానని దగ్గుపాటి సౌభాగ్య మీడియా ప్రతినిధులకు తెలిపారు

## డిప్యూటీ ఎంపీడీవో కి సన్మానం



ఉరవకొండ, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

విడపనకల్లో మండలమునకు డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి చేపట్టిన నందకుమార్ కి జై భీమ్ యువజన సంఘం తరపున శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు తమన్న , అధ్యక్షులు లేపాక్షి , సెక్రెటరీ ఎంఎం రాజేష్ , ఉపాధ్యక్షులు సోమశేఖర్ , ఈసీ మెంబర్స్ కిష్ట బాలు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు అసమర్థత వల్లే రైతుల ఆత్మహత్యలు



పుట్లూరు, డిసెంబర్ 5 (అనంత ప్రభ)

ముఖ్యమంత్రి చంద్రబాబు అసమర్థత కారణంగానే రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సినిమా టికెట్లకు మద్దతు ధర ఇచ్చే ఈ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అరటి ధరలు అమాంతం పడిపోవడంతో పంట సాగుకు చేసిన అప్పు తీర్చే మార్గం లేక శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన అరటి రైతు నాగలింగం గురువారం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి శుక్రవారం ఉదయాన్నే మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్, వైఎస్ఆర్‌సీపీ నేతలు ఎల్లుట్ల గ్రామానికి వెళ్లి రైతు నాగలింగం కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రైతు నాగలింగం ఆత్మహత్య రాష్ట్రంలోని అన్నదాతల దయనీయ పరిస్థితిని ప్రతిబింబిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతాంగం అష్టకష్టాలు పడుతోందని తెలిపారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరల్లేక నష్టాలపాలై.. అప్పులబారి నుంచి బయటకు వచ్చే మార్గం లేక దయనీయ స్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1996 నుంచి 2004 వరకు చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో జిల్లాలో రైతుల వలసలు, ఆత్మహత్యలు అధికంగా జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ అలాంటి పరిస్థితి వస్తోందని తాము హెచ్చరిస్తూనే ఉన్నామని గుర్తు చేశారు. అనంతపురం జిల్లాను ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దని ముఖ్యమంత్రి నుంచి ప్రజాప్రతినిధుల వరకు ఎన్నో సార్లు విజ్ఞప్తి చేశామని, అయినా రైతులను ఆదుకునే చర్యలు తీసుకోలేదన్నారు. అరటి రైతు నాగలింగం ఆత్మహత్యను కూడా ప్రభుత్వం వక్రీకరిస్తుండడం బాధాకరమన్నారు. సినిమా టికెట్లకు మద్దతు ధర ప్రకటించే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు రైతు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించలేరా? అని ప్రశ్నించారు. “మీ నిర్లక్ష్యం, మీ అసమర్థత, దద్దమ్మ ప్రభుత్వ విధానాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు” అని ధ్వజమెత్తారు. రైతు నాగలింగం మృతదేహానికి చట్టానికి విరుద్ధంగా పోస్టుమార్టం నిర్వహించి పోలీసు బందోబస్తు మధ్య అంత్యక్రియలు నిర్వహించారని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని తెలిపారు. రైతులెవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీ తరఫున పోరాటం చేస్తుందని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. చావు పరిష్కార మార్గం కాదని, కుటుంబాలను అనాథలు చేసి వెళ్లిపోవద్దని కోరారు. కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించడానికి ఈనెల 8వ తేదీన కలెక్టరేట్ లేదా జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని తెలిపారు.

రైతు నాగలింగం కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రభుత్వం రైతు నాగలింగం కుటుంబానికి న్యాయం చేయాలని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైజలనాథ్ కోరారు. రూ.25 లక్షల పరిహారం అందించాలన్నారు. అరటి పంటకు ధరల్లేక రైతు ఆత్మహత్య చేసుకుంటే దాన్ని కూడా వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. తమ మాట వినకపోతే ఆర్థిక సాయం కూడా అందదు అంటూ కొందరు బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ విధానాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. కూటమి పాలనలో ఇన్సూరెన్స్ లేదు, ఇన్‌పుట్ సబ్సిడీ లేదు, అరటి పంటను కొనేవాళ్లు లేరు అని అన్నారు. ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం అవుతోందని దుయ్యబట్టారు. అర్ధరాత్రి పోస్టుమార్టం చేసి పంపడం ఏంటని ప్రశ్నించారు. రైతులు ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. తక్షణం ప్రభుత్వం అరటి పంటను కొనుగోలు చేయాలన్నారు

AP 4PG 6 12 2025 SATURDAY qxp_Layout 1 06-12-2025 06:16 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?




కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

దేవీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com